RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 2 సంచిక : 271 బుధవారం 8, అక్టోబర్ 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## వైభవంగా పౌర్ణమి

# గరుడసేవ

**తిరుమల, పబ్లిక్ టుడే :** తిరుమలలో మంగళవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించారు రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, బోర్డు సభ్యులు నరేష్, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నారావారిపల్లెలో

# నారా కుటుంబం



◆ సంప్రదాయంగా రామ్మూర్తి నాయుడి సంవత్సరీకం

◆ స్మృతి వనం ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**చంద్రగిరి , పబ్లిక్ టుడే:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు తమ్ముడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు సంవత్సరీకం సాంప్రదాయ పద్ధకంగా నిర్వహించారు. తమ్ముని సంవత్సరీకం కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉండవల్లి నుండి హెలికాప్టర్లో ఏ రంగంపేట వద్ద హెలిపాడ్‌కు ఉదయం 11:30 గంటలకు చేరుకున్నారు.

- మిగతా 2లో..



## నేడు చిత్తూరు ఉమ్మడి జిల్లాలో

# భారీ వర్షం

### పిడుగులు పడే అవకాశం

అమరావతి పబ్లిక్ టుడే : ఏపీకి వర్ష సూచన చేసింది విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ద్రోణి ప్రభావంతో బుధవారం వానలు కురుస్తాయంది. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.ఉత్తరాంధ్ర, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు కాకినాడ జిల్లా డి.పోలవరంలో 90 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనకాపల్లిలో 70.5 మిల్లీమీటర్లు, విజయనగరం జిల్లా చీపురుపల్లిలో 66.5 మిల్లీమీటర్లు, కాకినాడ జిల్లా కోటనందూరులో 64.7 మిల్లీమీటర్లు, నెల్లూరు జిల్లా చినపవానిలో 57మిల్లీమీటర్లు, అల్లూరి జిల్లా పైనంపాడులో 56.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## రౌడీలను హడలెత్తిస్తున్న..

# ఉమ్మడి జిల్లా ఎస్పీలు!

❖ రోడ్లపై నేరస్తుల ఊరేగింపు

❖ కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




**తిరుపతి, పబ్లిక్ టుడే క్రైమ్ :** తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎస్పీలు రౌడీలను హడలెత్తిస్తున్నారు. నేరాలు చేసిన వారిని రోడ్డుపై నడిపించి హెచ్చరిక చేశారు. ప్రజల్లో మేమున్నాం అన్న బరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఎంతటి వారైనా చట్టం ముందు సమానమే అన్న విషయం స్పష్టం చేశారు. శాంతి భద్రతకు భంగం కలిగిస్తే వదిలి పెట్టమని బహిరంగ హెచ్చరిక చేశారు. తిరుపతి నగరంలోని విక్టరీ వైన్స్ వద్ద కత్తులు తిప్పుతూ వీరంగం సృష్టించిన ఫిరోజ్, సయ్యద్ బాషాను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ప్రవర్తించిన ఘటనలో,జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలీసులు వెంటనే స్పందించి, నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిని పోలీసులు తిరుపతి నగర ప్రధాన వీధులలో నడిపిస్తూ తిరుపతి జైలుకు తరలించారు. దీని ద్వారా ప్రజలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.అరెస్టయిన వారిలో ఒకరు గతంలోనూ క్రిమినల్ కేసులో సంబంధం కలిగి ఉన్నాడు.ఈసారి కూడా చట్టాన్ని ఉల్లంఘించడంతో, పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి అతనికి మంజూరైన బెయిల్‌ను రద్దు

- మిగతా 3లో..

# నారావారిపల్లెలో నారా కుటుంబం








(మొదటిపేజీ తరువాయి)
సీఎం చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని), జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి రోడ్డు మార్గంలో 12 గంటలకు స్వగృహానికి చేరుకున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , నారా భువనేశ్వరి, కీ. శే. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులు నారా ఇందిరా, నారా రోహిత్, నారా గిరీష్ కలసి దివంగత రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం నిర్మించిన స్మృతి వనానికి చేరుకొని ప్రారంభించారు. సాంప్రదాయబద్ధంగా అర్చకులు రామ్మూర్తి నాయుడు ఘాట్ కి పూజలు నిర్వహించారు. స్మృతి వనం నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు ప్రజలకు అభివాదాలు తెలుపుతూ నడుచుకుంటూ ప్రజల వద్దకు వచ్చి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం సంతాప సభ స్థలి వద్ద ఏర్పాటు చేసిన దివంగత రామమూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి,పుష్పాంజలి ఘటించారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్వగృహం లోకి చేరుకున్నారు. అనంతరం దయాధులతో నటింట తలిగేసిన అన్న ప్రసాదాన్ని, విందు భోజనాలను స్వీకరించారు. మధ్యాహ్నం రెండు గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లో ఇద్దరు కలిసి హెలిపాడ్ వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని), పులివర్తి వినిల్ లు చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి పనులను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. 2.25 నిమిషాలకు హెలికాప్టర్లో ఉండవల్లికి తిరిగి ప్రయాణమయ్యారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు సాదర వీడ్కోలు

నారావారిపల్లి పర్యటన ముగించుకుని ఉండవల్లికి వెళు తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ నగరపాలక మున్సిపల్ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి, ఎస్పి సుబ్బరాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని), బొజ్జల సుధీర్ రెడ్డి, డాక్టర్ థామస్, డాక్టర్ కె. మురళీమోహన్, ఆదిమూలం, గాలి భాను ప్రకాష్, శ్యాప్ చైర్మన్ ఏ రవి నాయుడు, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, చూడ చైర్మన్ హేమలత, ,యాదవ కార్పొరేషన్ చెర్మన్ నరసింహ యాదవ్, వణ్య కుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ రుద్రకోటి సదాశివం, సింగంశెట్టి సుబ్బరామయ్య, తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్ ప్రజా ప్రతినిధులు తదితర అధికారులు ప్రజాప్రతినిధులు సాదరంగా వీడ్కోలు పలికారు.

## అభిమానులు, సందర్శకులకులతో కిటకిటలాడిన నారావారిపల్లి.

నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరీకం కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా నారావారిపల్లి కి వచ్చిన అభిమానులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో క్రికెట్లాడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లను స్వగృహంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్ నాయుడు, జంగాలపల్లి శ్రీనివాసులు, పాశం సునీల్, నెలవల విజయశ్రీ, డాక్టర్ కె మురళీమోహన్, షాజహాన్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు ఎం సుగుణమ్మ, ఏఎస్ మనోహర్, ఎస్ సి వి నాయుడు, టిటిడి మాజీ చైర్మన్ చదరవాడ కృష్ణమూర్తి, నాయకులు శ్రీధర్ వర్మ, కే వేణుగోపాల్, లంకెళ్ళ లలిత, కటారి హేమలత, సింగంశెట్టి సుబ్బరామయ్య,అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్శకులకు అభిమానులకు ప్రత్యేకంగా మధ్యాహ్నం రుచికరమైన విందు భోజనాలను ఏర్పాటు చేశారు.

## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

సీఎం చంద్రబాబు నాయుడు నారావారిపల్లి పర్యటన సందర్భంగా తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



## చెవిరెడ్డి బెయిల్ కోసం
# మల్లయ్యకు మొక్కలు



**రామచంద్రాపురం, అక్టోబర్ 07 పబ్లిక్ టుడే :** మద్యం అక్రమ కేసులో అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి త్వరగా బెయిల్ రావాలని కోరుతూ అనుపల్లి పంచాయితీ యూత్ ప్రెసిడెంట్ బోడి రెడ్డి హేమంత్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో శ్రీబుగ్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో మల్లయ్య కు 516 కొబ్బరికాయలు కొట్టి, స్వామివారిని ఆరాధించారు. మంగళవారం పంచాయతీ యువకులు కలిసి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల సేవ కోసం తిరిగి రావాలని, సత్యం విజయం సాధించాలి అంటూ గట్టిగా నినాదించారు. యూత్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, చెవిరెడ్డి అన్యాయంగా ఇరికించబడ్డారు. ఆయన సేవలు తిరుపతి జిల్లా అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజల మద్దతు ఆయనతోనే ఉందని, ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి, కడిగిన ముత్యంలా బయటకు రావాలని యువకులు అభిలాషించారు. కార్యక్రమంలో, మార్కొండ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భూపతి రెడ్డి, నరేష్ రెడ్డి, హేమశేఖర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భరత్,వెంకటేష్, సతీష్, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

చేయించారు.ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ సమాజంలోభయ భ్రాంతులు సృష్టించే, వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. తిరుపతి పోలీసులు, ప్రజల శాంతి భద్రతను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. వారం క్రితం లీలా మహల్ సెంటర్ వద్ద తాగి తల్లీ కూతుళ్లను వేధించిన ఆకతాయి యువకులను పోలీసులు పట్టుకుని బైండ్ ఓవర్ కేసు పెట్టారు. కౌన్సెలింగ్ చేసి పరివర్తన తీసుకుని వచ్చారు. వారిని పెంచి పోషిస్తున్న నాయకునికి ఎస్పీ వార్నింగ్ ఇచ్చారు. చిత్తూరులో ఒక అమ్మాయిపై సామూహిక అత్యాచారం చేసిన వారిని ఎస్పీ తుషార్ డూడీ ఆదేశంతో పోలీసులు రోడ్లపై ఊరేగించారు. కోర్టు ద్వారా రిమాండ్ విధించి జైలుకు తరలించారు. అలాగే రెండు జిల్లాలలో జరుగుతున్న అక్రమాలపై ఉక్కు పాదం మోపడానికి సిద్ధంగా ఉన్నారు.

## తిరుమలలో వర్షం

**తిరుమల పబ్లిక్ టుడే** తిరుమలలో మంగళవారం దాదాపు మూడు గంటల పాటు భారీ వర్షం కురిసింది. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు జలమయం కావడంతో, దర్శనం తర్వాత తమ గదులకు తిరిగి వెళ్లి లడ్డూ అమ్మకపు కేంద్రాలను సందర్శించడానికి ప్రయత్నించే భక్తులు ఇబ్బందులకు గురయ్యారు.శ్రీవారి బ్రహ్మోత్సవ వేడుకల కోసం ఇటీవల ఏర్పాటు చేసిన షెడ్లను భక్తులు ఉపయోగించుకుంటున్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో గాలిలో చలి తీవ్రమైంది.దర్శనం అనంతరం వసతి గదులకు వెళ్లడంలో కష్టాలు ఎదురవుతున్నాయి. ఘాట్ రోడ్లలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. కొండచరియలు విరిగే ప్రమాదం ఉన్నందున సిబ్బందిని అప్రమత్తంగా మోహరించారు.

## సీజేఐ గవాయిపై దాడి..
# రాజ్యాంగంపై దాడి



**రేణిగుంట, అక్టోబర్ 7 , పబ్లిక్ టుడే:** సీజేఐ బి.రామకృష్ణ గవాయి పై దాడి రాజ్యాంగంపై దాడేనని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కృష్ణ అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక తరపున మంగళవారం తిరుపతిలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి తిరుపతి పట్టణ న్యాయస్థానముల సముదాయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు వెలుపల స్టార్ కృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు పల్లెటూర్ల లో, గ్రామాలలో ఎస్సీ,ఎస్టీ లపై దాడులు, దౌర్జన్యాలు జరిగేవని, ఐతే దేశంలోనే అత్యంత రాజ్యాంగ ప్రాధాన్యత కలిగిన తటస్థ స్వతంత్ర వ్యవస్థ అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే ఛాందస లాయర్ షూ విసరడానికి ప్రయత్నం చేశాడంటే కులవివక్ష ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని మండిపడ్డారు. సదరు మూర్ఖ లాయర్ కిషోర్ ను ప్రజా సమక్షంలో ఉరి తీయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే దళితులందరూ ఐకమత్యంతో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అంబేద్కర్ భవన్ చైర్మన్ డాక్టర్ పరమశివన్, ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ రావు,దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ధనశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవ,మాల ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు, సురేష్, రఫీ హిందూస్తానీ,గోపాల కృష్ణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సహజ పద్ధతిలో
# పెరటి తోటల పెంపకం

### - సీకే పల్లి గ్రామ సమాఖ్య ప్రథమం
### - స్వచ్ఛాంధ్ర అవార్డుకు ఎంపిక



**రామచంద్రపురం, అక్టోబర్ 07 పబ్లిక్ టుడే :** తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలంలోని సి కె పల్లి గ్రామ సమాఖ్య నందు ప్రకృతి పద్ధతులలో పెరటి తోటల పెంపకంలో డ్వాక్రా మహిళలు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గ్రామ సమైక్యకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ఏపీ రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ ఎం సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్పర్సన్ జి నరసింహ యాదవ్, రాష్ట్ర నాయ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డిఆర్డిఏ పిడి టీఎన్ శోభన్ బాబు డిపిఒ సుశీల దేవిలు సోమవారం వెలుగు ఏపీఎం. గురుమూర్తి., గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు గీత, సంఘమిత్ర మునీశ్వరి లకు అందజేశారు. ఆగస్టు 20వ తారీఖున రాష్ట్రస్థాయి అధికారులు కిచెన్ గార్డెన్ సహజ పద్ధతులలో ( పెరటి తోటల పెంపకం ) సికె పల్లి గ్రామ సమైక్యలోని డ్వాక్రా మహిళలు చేపట్టిన పెరటి తోటల పెంపకాన్ని పరిశీలించారు. రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు పెరటి తోటల పంపకంలో సికె పల్లి గ్రామ సమాఖ్య డ్వాక్రా మహిళలు విషరహితమైన నాణ్యమైన కూరగాయలను, ఆకుకూరలను పండిస్తున్నారని ఆ మహిళలను అభినందించారు. రాష్ట్ర కమిటీ సిఫార్సు మేరకు జిల్లా అధికారులు పెరటి తోటల పెంపకంలో సి కె పల్లి వివో కి స్వచ్ఛంద్ర అవార్డు దక్కిందని వెలుగు ఏపీఎం గురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సంఘమిత్ర మునీశ్వరి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు, గ్రామ మహిళలు ప్రతి ఒక్కరూ ప్రకృతి పద్ధతులలో పెరటి తోటలు పెంచడం వల్ల మహిళలు ఆరోగ్యం కుటుంబాల ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఆర్థికంగా ఎదుగుదల ఏర్పడుతుందని, గ్రామ సంఘాలలో, గ్రామ సమైక్య సమావేశాలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెరటి తోటల పెంపకం పై అవగాహన కల్పిస్తున్నారని తద్వారా మహిళలుముందుకొస్తున్నారని. నా వంతు బాధ్యతగా ప్రతి ఒక్క మహిళకు పెరటి తోటలు వేసుకోవాలని తెలియజేశానని తెలిపారు. సికె పల్లి గ్రామ సమాఖ్య కు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అవార్డు రావడం పట్ల మండల సమాఖ్య సభ్యులు, సంఘమిత్రలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడా సామగ్రి పంపిణీ



**గూడూరు అక్టోబర్ 07, పబ్లిక్ టుడే:** తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్ కె. శ్రీనివాస రావు దాతృత్వం తో హాకీ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ విద్య, వైద్యం మీద అనేక సేవా కార్యక్రమములు చేస్తుంటుంది. అందులో భాగంగానే ఈరోజు క్రీడా సామాగ్రి ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా సామాగ్రి దాత కే శ్రీనివాసరావు, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రామ్మోహన్ రావు, వాసు గౌడ్,సనత్ కుమార్ రెడ్డి, కోట కృష్ణ, పి ఈ టి భాస్కర్, పెంచలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## యానాదుల ఆస్తులను కాజేస్తున్న

# 'కాల్ మనీ ఫ్యామిలీ' పై చర్యలు తీసుకోవాలి

❖ఎస్టీ కమీషన్, జిల్లా ఎస్పీలకు తప్పుడు నివేదికలు ఇవ్వడం అన్యాయం

❖కృష్ణాపురం గిరిజన కాలనీ యానాదుల ప్రాణాలు కాపాడాలి

❖జిల్లా కలెక్టర్, ఎస్పీలు సమగ్ర విచారణ జరిపించాలి

❖ దళిత, గిరిజన సంఘాల డిమాండ్

**గూడూరు, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన చిల్లకూరు కృష్ణాపురం గిరిజన కాలనీలో కాల్ మనీ ఫ్యామిలీ గిరిజనుల పేదరికాన్ని అడ్డుపెట్టుకొని అధిక వడ్డీలకు ఋణాలు ఇచ్చి గిరిజనులపై దౌర్జన్యాలకు పాల్పడుతూ వారి ఇళ్లను ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్న కాల్ మనీ ఫ్యామిలీ పై చర్యలు తీసుకోవాలని గిరిజన, దళిత సంఘాల నాయకులు పోట్లూరి శ్రీనివాసులు, చెన్నూరు మస్తాన్ డిమాండ్ చేశారు. మంగళవారం చిల్లకూరు కృష్ణాపురం గిరిజన కాలనీ లో బాధిత గిరిజనకుటుంబం కొమరగిరి సీతారామమ్మ కుటుంబాన్ని వారు కలుసుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.తప్పుడు సర్వే నంబర్లతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న సచివాలయ మహిళా పోలీస్ బెల్లంకొండ సౌమ్య నిర్వాకం కారణం గా తమకు రక్షణ కరువైందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు.దళిత, గిరిజన నాయకులు మాట్లాడుతూ తమ నిజ నిర్ధారణలో తెలిసిన విషయాలను మీడియాకు వెల్లడించారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కృష్ణాపురం గిరిజన కాలనీకి చెందిన కొమరగిరి సీతారావమ్మ అనే గిరిజన మహిళ తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సచివాలయ కానిస్టేబుల్ తల్లి బెల్లంకొండ ధనలక్ష్మి అనే వడ్డీ వ్యాపారి దగ్గర కొంత సొమ్ము అప్పుగా తీసుకొని భాకీ పడింది. గిరిజన మహిళ అయిన సీతారావమ్మ నిరక్షరాస్యురాలు కావడంతో ఇది ఆసరాగా తీసుకొని ఆమె భాకీకి సంబంధించి ధనలక్ష్మి సీతారావమ్మ దగ్గర ఏదో పేపర్ మీద సంతకం పెట్టుకుని ఇల్లును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. సీతారావమ్మ తీసుకున్న బాకీనీ తిరిగి చెల్లించేందుకు వెళ్ళగా బాకీ చెల్లించిన అవసరం లేదు మీ ఇల్లును నాకు రిజిస్ట్రేషన్ చేసావు కదా అని సమాధానం చెప్పడంతో అవాక్కైన సీతారావమ్మ తమ బంధువులకు తెలిపింది.

వారి బంధువులు సమగ్రంగా విచారించగా తప్పుడు సర్వే నంబర్ తో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిసింది. చిల్లకూరు అరుంధతి వాడకు చెందిన సర్వే నంబర్ 211తో కృష్ణాపురం గిరిజన కాలనీ సర్వే నెంబర్ 417 లో ఉన్న సీతారావమ్మ ఇంటిని ధనలక్ష్మి కుమార్తె అయిన ప్రభుత్వ మహిళా పోలీస్ ఉద్యోగి బెల్లంకొండ సౌమ్య కి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, బ్యాంకు రుణం కూడా పొందినట్లు తెలిసింది. చిల్లకూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 417 లో అసైన్ మెంట్ భూమిలో విస్తరించి వున్న కృష్ణాపురం గిరిజన కాలనీ లో ని ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల స్థలాలకు ఎక్కడో దూరంగా వున్న 211 సర్వే నెంబర్ తో తప్పుడు పత్రాలు సృష్టిస్తూ కాల్ మనీ ఫ్యామిలీ అక్రమ రిజిస్ట్రేషన్ లు చేయించుకుంటూ వివిధ శాఖల అధికారులను మోసాగిస్తున్నారన్నారు. ఇదే క్రమంలో బంగారయ్య, సీతారామమ్మ తదితర యానాదుల ఇళ్లను అక్రమ రిజిస్ట్రేషన్ లకు పాల్పడి ప్రయివేట్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ లకు టోకరా వేసి గిరిజనుల ఇళ్లపై లక్షలాది రూపాయలు మోసపూరితంగా రుణాలు పొందారన్నారు.అప్పటినుండి సీతారావమ్మ వారి బంధువులు అధికారులకు ఫిర్యాదు చేయగా విచారించి పోలీసు ఉద్యోగి తప్పుడు సర్వేరిపోర్ట్ ఇచ్చినట్లు రిజిస్ట్రేషన్ కూడా అక్రమంగా జరిగినట్లు నిర్ధారణ కు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ నేరుగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం, చిల్లకూరు ఎస్ ఐ లను కూడా నివేదికను కోరినట్లు తెలిపారు.పలు ఆధారాలతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినా ఆ ఫిర్యాదులను చిల్లకూరు పోలీస్ స్టేషన్



అధికారులు బుట్ట దాఖలు చేస్తున్నారని వారు ఆవేదన చెందారు.తమకు సచివాలయ పోలీస్ సౌమ్య కాల్ మనీ ఫ్యామిలీ దౌర్జన్యాల నుంచి కాపాడాలని, ప్రాణ రక్షణ కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్,జిల్లా ఎస్పీ లకు ఫిర్యాదు చేసినా వారి ఆదేశాలను కూడా లెక్కచేయకుండా గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు పోలీసులు తమ తోటి మహిళా ఉద్యోగిని కాపాడుకునే విధంగా అక్రమార్కులకు అండగా ఉంటున్నారని బాధిత కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.తమ ప్రాణాలకు రక్షణ కల్పించమని సీతారామమ్మ కుటుంబం చిల్లకూరు పోలీస్ లకు మొర పెట్టుకుంటుంటే సివిల్ మ్యాటర్ అని ప్రక్క దారి పట్టిస్తూ ఎస్టీ కమీషన్,జిల్లా ఎస్పీలకు కూడా తప్పుడు నివేదికలు ఇస్తూ గిరిజన కుటుంబానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. “దళితులు,యానాదులు అప్పులు తీసుకోవడం తిరిగి చెల్లించకుంటే కులం పేరుతో దూషించి బెదిరింపులు చేయడం ఎంతో మందిని అవమానకరంగా మాట్లాడుతున్న ఓ పోలీస్ అధికారి తీరు విచారకరం అన్నారు.కాల్ మనీ మహిళా పోలీస్ కుటుంబం పై తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుజిల్లా కలెక్టర్, ఎస్పీ లు సమగ్ర విచారణ జరిపించాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కృష్ణాపురం యానాదులకు న్యాయం చేయకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తాం అని వారు తెలిపారు.ర్ రుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన చిల్లకూరు కృష్ణాపురం గిరిజన కాలనీలో కాల్ మనీ ఫ్యామిలీ గిరిజనుల పేదరికాన్ని అడ్డుపెట్టుకొని అధిక వడ్డీలకు ఋణాలు ఇచ్చి గిరిజనులపై దౌర్జన్యాలకు పాల్పడుతూ వారి ఇళ్లను ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్న కాల్ మనీ ఫ్యామిలీ పై చర్యలు తీసుకోవాలని గిరిజన, దళిత సంఘాల నాయకులు పోట్లూరి శ్రీనివాసులు, చెన్నూరు మస్తాన్ డిమాండ్ చేశారు. మంగళవారం చిల్లకూరు కృష్ణాపురం గిరిజన కాలనీ లో బాధిత గిరిజనకుటుంబం కొమరగిరి సీతారామమ్మ కుటుంబాన్ని వారు కలుసుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.తప్పుడు సర్వే నంబర్లతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న సచివాలయ మహిళా పోలీస్ బెల్లంకొండ సౌమ్య నిర్వాకం కారణం గా తమకు రక్షణ కరువైందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు.దళిత, గిరిజన నాయకులు మాట్లాడుతూ తమ నిజ నిర్ధారణలో తెలిసిన విషయాలను మీడియాకు వెల్లడించారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కృష్ణాపురం గిరిజన కాలనీకి చెందిన కొమరగిరి సీతారావమ్మ అనే గిరిజన మహిళ తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సచివాలయ కానిస్టేబుల్ తల్లి బెల్లంకొండ ధనలక్ష్మి అనే వడ్డీ వ్యాపారి దగ్గర కొంత సొమ్ము అప్పుగా తీసుకొని భాకీ పడింది. గిరిజన మహిళ అయిన సీతారావమ్మ నిరక్షరాస్యురాలు కావడంతో ఇది ఆసరాగా తీసుకొని ఆమె భాకీకి సంబంధించి ధనలక్ష్మి సీతారావమ్మ దగ్గర ఏదో పేపర్ మీద సంతకం పెట్టుకుని ఇల్లును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. సీతారావమ్మ తీసుకున్న బాకీనీ తిరిగి చెల్లించేందుకు వెళ్ళగా బాకీ చెల్లించిన అవసరం లేదు మీ ఇల్లును నాకు రిజిస్ట్రేషన్ చేసావు కదా అని సమాధానం చెప్పడంతో అవాక్కైన సీతారావమ్మ తమ బంధువులకు తెలిపింది. వారి బంధువులు సమగ్రంగా విచారించగా తప్పుడు సర్వే నంబర్ తో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిసింది. చిల్లకూరు అరుంధతి వాడకు చెందిన సర్వే నంబర్ 211తో కృష్ణాపురం గిరిజన కాలనీ సర్వే నెంబర్ 417 లో ఉన్న సీతారావమ్మ ఇంటిని ధనలక్ష్మి కుమార్తె అయిన ప్రభుత్వ మహిళా పోలీస్ ఉద్యోగి బెల్లంకొండ సౌమ్య కి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, బ్యాంకు రుణం కూడా పొందినట్లు తెలిసింది. చిల్లకూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 417 లో అసైన్ మెంట్ భూమిలో విస్తరించి వున్న కృష్ణాపురం గిరిజన కాలనీ లో ని ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల స్థలాలకు ఎక్కడో దూరంగా వున్న 211 సర్వే నెంబర్ తో తప్పుడు పత్రాలు సృష్టిస్తూ కాల్ మనీ ఫ్యామిలీ అక్రమ రిజిస్ట్రేషన్ లు చేయించుకుంటూ వివిధ శాఖల అధికారులను మోసాగిస్తున్నారన్నారు. ఇదే క్రమంలో బంగారయ్య, సీతారామమ్మ తదితర యానాదుల ఇళ్లను అక్రమ రిజిస్ట్రేషన్ లకు పాల్పడి ప్రయివేట్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ లకు టోకరా వేసి గిరిజనుల ఇళ్లపై లక్షలాది రూపాయలు మోసపూరితంగా రుణాలు పొందారన్నారు.అప్పటినుండి సీతారావమ్మ వారి బంధువులు అధికారులకు ఫిర్యాదు చేయగా విచారించి పోలీసు ఉద్యోగి తప్పుడు సర్వేరిపోర్ట్ ఇచ్చినట్లు రిజిస్ట్రేషన్ కూడా అక్రమంగా జరిగినట్లు నిర్ధారణ కు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ నేరుగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం, చిల్లకూరు ఎస్ ఐ లను కూడా నివేదికను కోరినట్లు తెలిపారు.పలు ఆధారాలతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినా ఆ ఫిర్యాదులను చిల్లకూరు పోలీస్ స్టేషన్ అధికారులు బుట్ట దాఖలు చేస్తున్నారని వారు ఆవేదన చెందారు.తమకు సచివాలయ పోలీస్ సౌమ్య కాల్ మనీ ఫ్యామిలీ దౌర్జన్యాల నుంచి కాపాడాలని, ప్రాణ రక్షణ కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్,జిల్లా ఎస్పీ లకు ఫిర్యాదు చేసినా వారి ఆదేశాలను కూడా లెక్కచేయకుండా గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు పోలీసులు తమ తోటి మహిళా ఉద్యోగిని కాపాడుకునే విధంగా అక్రమార్కులకు అండగా ఉంటున్నారని బాధిత కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.తమ ప్రాణాలకు రక్షణ కల్పించమని సీతారామమ్మ కుటుంబం చిల్లకూరు పోలీస్ లకు మొర పెట్టుకుంటుంటే సివిల్ మ్యాటర్ అని ప్రక్క దారి పట్టిస్తూ ఎస్టీ కమీషన్,జిల్లా ఎస్పీలకు కూడా తప్పుడు నివేదికలు ఇస్తూ గిరిజన కుటుంబానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

# జగన్మోహన్‌రెడ్డి జీవితం నకిలీకి చిరునామా

## -డా.యం.ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీవితమంతా నకిలీకి చిరునామా అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.అన్నమయ్య జిల్లా, ములకల చెరువులో బయటపడిన కల్తీ మద్యం తయారీ కేంద్రం కేసులో మొత్తం 14 మందిని గుర్తించిన పోలీసులు ఇప్పటికే 10 మందిని అరెస్టు చేసారని, టీడీపీ నేతలు జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయం పై దర్యాప్తు జరుగుతోందని, ముందుగానే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి చాలామంది చనిపోతే, అసెంబ్లీ సాక్షిగా వైసీపీ మంత్రి జోగి రమేష్ ఆ మరణాలను అవహేళన చేశారని, అదే ప్రస్తుత కూటమి పాలనలో కల్తీ మద్యాన్ని పట్టుకొని, నిందితులపై కేసులను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సీఎం చంద్రబాబు పక్షపాత రహిత పాలన మరోసారి రుజువు చేశారని గుర్తు చేశారు.కల్తీ మద్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చిరునామాగా మార్చివేసి, ప్రజల రక్త మాంసాలతో వ్యాపారం చేసి, కల్తీ మద్యం అమ్మి, ప్రజల ప్రాణాలతో ఆడుకున్న జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.మద్యపానం సేవించే వారిని 25 ఏళ్ళకి తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డికి నకిలీ మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని ఆరోపించారు. సొంత కుటుంబ సభ్యులతో పద్యం వ్యాపారం



చేయిస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు, వైఎస్ రెడ్డి చేత జగన్మోహన్ రెడ్డి చేయిస్తున్న వ్యాపారం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కెనుమాకులపల్లికి స్వచ్ఛాంధ్ర అవార్డు



**శాంతిపురం, పబ్లిక్ టుడే :** మండలంలోని కెనుమాకులపల్లి గ్రామపంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డు దక్కింది..సోమవారం ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సర్పంచ్ ఏ వి జయరాం, పంచాయతీ కార్యదర్శి ఎ ఎస్ స్వాతి అందుకున్నారు. ఇతర పంచాయతీ సర్పంచులు కెనుమాకులపల్లి ఆదర్శంగా తీసుకోవాలని సూచించినట్లు సర్పంచ్ తెలిపారు.పంచాయతీని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏ వి జయరాం మాట్లాడుతూ సి ఎం చేతుల మీదగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తితో మరింత అభివృద్ధికి పాటుపడతానన్నారు.. పంచాయతీలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కొరత లేకుండా ఏర్పాటు చేశామన్నారు.. రానున్న రోజుల్లో పంచాయతీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడమే ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో , పంచాయతీ సెక్రెటరీ ఎ ఎస్ స్వాతి, పంచాయతీ సర్పంచ్ ఏ వి జయరాం పాల్గొన్నారు.

# విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** జీఎస్టీ పన్నులు తగ్గింపుపై పట్టణంలోని శ్రీ సరస్వతీ బాయి మున్సిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన ,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు, పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జీఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యవసర వస్తువులు, మందులపై జీరో శాతం జీఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యవసాయ యంత్రాలపై 12 శాతం ఉన్న జీఎస్టీ ను 5 శాతానికి తగ్గించడం,ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు.ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు. ఎంఎస్ఎంలపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు,వ్యవసాయ,విద్యా రంగాలకు మేలు జరిగేలా జీఎస్టి తగ్గించారని ,మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. అలాగే విద్యార్థులు అడిగిన పలు అనుమానాలను వారు నివృత్తి చేశారు.విద్యార్థినీలు మాట్లాడుతూ పాఠశాల నందు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టి సవరణ సమీకరణను తమపాఠశాల ఉపాధ్యాయులు తమకు అర్థమయ్యే విధంగా అవగాహన సదస్సు ద్వారా తెలియజేశారని.




చదువుకునే విద్యా వస్తువులపై జీరో శాతం జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడంవిద్యకు సంబంధించిన వస్తువులకు పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ముఖ్యంగా పెన్సిళ్లు, షార్పనర్లు, క్రేయాన్స్, పేస్టల్ రంగులు, మ్యాప్? పటాలు, ఛార్టులు, గ్లోబులపై ఇకపై ట్యాక్స్? పడదు. ఇంతకుముందు వరకు 12 శాతం ట్యాక్సులు ఉన్న నోటు బుక్కులు, ఎక్సర్?సైజ్? బుక్స్?లను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. 5శాతం శ్లాబులో ఉన్న చిన్నారులు వాడే ఏరేజర్స్?ను జీరో ట్యాక్స్?గా జీరో చేయడంపై విద్యార్థులంతా హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.. గతము జీఎస్టీ తగ్గింపు పై తమ ఉపాధ్యాయులు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్గొన్నామని తెలియజేశారు.ఈ కాంపిటీషన్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి బహుమతులు ప్రధానం చేశారని ఈ సందర్భంగా విద్యార్థులు తెలియజేశారు.

# నిత్యాన్నదాన పథకానికి విరాళం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి మంగళవారం కడపకు



చెందిన కుప్పన్నగారి రామాంజనేయరెడ్డి 50100 రూపాయలు విరాళం ఆలయ అధికారులకు అందించారు,ఈ విరాళాన్ని నిత్య అన్నదాన పథకానికి వినియోగిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు, అనంతరం జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు, దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంబులెన్స్‌లను ప్రారంభించిన కలెక్టర్

**చిత్తూరు పబ్లిక్ టుడే** జిల్లాలో పాత అంబులెన్స్‌ల స్థానంలో కొత్తవి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన అత్యవసర సేవలు అందిస్తామని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో కొత్త అంబులెన్స్‌ను కలెక్టర్, డీసీహెచ్ఎస్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రి కి సంబంధించి పాత బడిన అంబులెన్స్‌ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐఓసీఎల్ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద త్వరలో మరొక అంబులెన్స్ రానుందని, దీనితో వీటి సంఖ్య నాలుగుకు చేరుతుందన్నారు. అత్యవసర వైద్య చికిత్స, రెఫరల్‌ల కోసం వేలూర్, తిరుపతిలోని ఆసుపత్రులకు రోగులను సరియైన సమయంలో తీసుకువెళ్లడానికి అంబులెన్స్‌లు




ఉపయోగకరంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, డీఎంఅండ్‌హెచ్ఓ డా.సుధారాణి, డీసీహెచ్ఎస్ పద్మాంజలి, మెడికల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ ఉషా, ఐఓసీఎల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీయూష్ మిట్టల్, సీజీఎం (ఆపరేషన్స్) సూరజ్ కుమార్ పట్నాయక్, జీఎం (ఎల్‌పీజీ) సతీష్ వెర్నేకర్, డీజీఎం(సీఎస్ఆర్ ), కైలాష్ కాంత్, చిత్తూరు ఐఓసీఎల్ ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ ఇంఛార్జ్ బి. రామారావు, చిత్తూరు ఐఓసీఎల్ పీఓఎల్ టెర్మినల్ ఇంచార్జి అరుణ్ ప్రసాద్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ సుకన్య సమృద్ధి యోజన గ్రామంగా అరవకొత్తూరు



**శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** మండలం లోని అరవ కొత్తూరు గ్రామం నందు 127 మంది బాలికలు ఉండగా 127 మంది బాలికలు సుకన్య సమృద్ధి యోజన పథకం తీసుకోవడంతో సంపూర్ణ సుకన్య యోజన గ్రామంగా ఈ గ్రామాన్ని తపాల శాఖ ప్రకటించింది,ఈ గ్రామానికి చెందిన తపాలా శాఖ అధికారిని మణిమాల గ్రామస్తులతో మమేకమై సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో ఈ పథకం యొక్క ప్రయోజనాలు తెలుసుకున్న చిన్నారుల తల్లులు ఈ పథకాన్ని తీసుకోవడంతో ఈ గ్రామం సంపూర్ణ సుకన్య యోజన పథకం గ్రామంగా ప్రకటించబడింది, ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఆడబిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్ది బంగారుమయం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సుకన్య సంయోజన పథకం ద్వారా తమ పిల్లల భవిష్యత్తుకు బంగారబాట వేస్తుందని తమకు తమ గ్రామంలోని తపాలా శాఖ అధికారిని మణిమాల తెలియజేయడంతో, తాము ఈ పథకాన్ని తీసుకున్నామని ,ఈ పథకం ద్వారా నెలకు తమ దగ్గర ఉన్న కొంత మొత్తాన్ని తపాలా శాఖలో జమచేస్తే తమ ఆడబిడ్డ 21 ఏళ్ల వచ్చేటప్పటికి అధిక వడ్డీతో ఎక్కువ మొత్తం డబ్బులు వస్తాయని,ఆ వచ్చిన డబ్బులతో తమ ఆడబిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సులువుగా ఉంటుందని, ఇంటర్ మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి మరి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, తపాల శాఖ ఉద్యోగిని మణిమాల మాట్లాడుతూ అరవ కొత్తూరు గ్రామం నందు ఉన్నత అధికారులు ఇచ్చిన సూచన మేరకు సుకన్య సమృద్ధి యోజన అనేది " బేటీ బచావో - బేటీ పఢావో" అనే చొరవ కింద ఆడపిల్లలకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశ్యంతో రూపొందించిన ప్రభుత్వ పొదుపు పథకాన్ని గ్రామంలో 127 మంది బాలికలు ఉండగా127 మందికి సుకన్య సమృద్ధి యోజన పథకం వారు తీసుకునేలా అవగాహన కల్పించి సుకన్య సమృద్ధి యోజన పథకం తీసుకునే విధంగా చేశానని, ఈ గ్రామంలో ప్రతి ఒక్కరు సుకన్య సమృద్ధి యోజన పథకం తీసుకోవడంతో ఈ గ్రామానికి శ్రీకాళహస్తి హెడ్ పోస్ట్ ఆఫీస్ అధికారులు సంపూర్ణ సుకన్య యోజన పథకం గ్రామంగా ప్రకటించారని తెలియజేశారు.ఈ పథకం వల్ల ఆడబిడ్డల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని, ఇంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓట్‌చోర్ గద్దిచోడ్ కార్యక్రమంలో దామోదరం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** రాహుల్ గాంధీ పిలుపు మేరకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాలతో మంగళవారం శ్రీకాళహస్తి మండలం విశాలాక్ష్మి నగర్ నందు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమంపై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర సంస్థ అయినటువంటి చీఫ్ ఎలక్షన్ కమిషన్ చేస్తున్నటువంటి అవకతవకలను ప్రజలకు చేరువ చేసే కార్యక్రమమే ఓట్ చోర్ గద్దిచోడ్ అని అన్నారు ,రాబోవు రోజుల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఇటువంటి అవకతవకలపై పూర్తి వ్యతిరేకతను తెలిపే రోజులు తొందరలోనే ఉన్నాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,బద్రి,మహేష్,తరుణ్,అరుణ్,చంద్రు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తి మండలంలోని రామానుజపల్లి గ్రామంలో మంగళవారం గంగమ్మ కొలుపును అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కొలుపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు,అనంతరం అమ్మవారు దర్శన ఏర్పాట్లు చేశారు, ఆలయ పూజారి అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పేడు మండలం ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, కూనాటి వెంకటేష్ యాదవ్, కూనాటి మనోహర్ యాదవ్, వైస్ ఎంపీపీ అక్కుపల్లి భానుమూర్తి యాదవ్, బిల్లు చెంచయ్య యాదవ్, ప్రసాద్ నాయుడు, లవకుమార్ నాయుడు, జడపల్లి జయచంద్ర, సీతారాంపేట గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రిన్సిపాల్‌కు

# బుద్ధ సేవారత్న అవార్డు



**వి.కోట పబ్లిక్ టుడే:** నవోదయ ప్రిన్సిపాల్ కు బుద్ద సేవ రత్న అవార్డు పొందినందుకు చిత్తూరు జిల్లా వాసులు అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళితే పలమనేరు నియోజకవర్గం వీకోట మండల పరిధిలోని బోయ చిన్నగనపల్లి గ్రామానికి చెందిన చక్రవర్తి విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మకంతో అంచలంచలుగా విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు.కర్ణాటక రాష్ట్రం హాసన్ నగరంలో నవోదయ పాఠశాలకు ఆయన ప్రిన్సిపాల్ గా కొనసాగుతున్నారు.ప్రిన్సిపాల్ గా ఉన్నప్పటికీ క్రమశిక్షణలో తనదైన శైలి ముద్ర వేసుకున్నారు, ముఖ్యంగా విద్యార్థుల పట్ల సేవా భావంతో కొనసాగుతూ, పిల్లల అభివృద్ధి కోసం నిరంతరము కృషి చేయడంతో పాటు, ప్రత్యేకంగా మోటివేషన్ క్లాసెస్ కూడా తీసుకోవడం వారి అభివృద్ధికి బాటలు వేశారు.ఆయన సేవలకు గుర్తింపుగా హాసన్ నగరంలో ఏర్పాటు చేసిన బౌద్ధ సమ్మేళనంలో బుద్ధ సేవ రత్న అవార్డు ఆయనకు బహుకరించడంతోపాటు,బుద్ధుని చిత్రపటం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా నవోదయ ప్రిన్సిపాల్ చక్రవర్తి మాట్లాడుతూ భారతదేశంలో కనుచూపుమేరకు చూసినట్లయితే అట్టడుగు వర్గాల్లోని పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత కాలంలో చదువుకోవడానికి చాలా ఇబ్బందులుగా ఉండేదని ప్రస్తుతం భారతదేశమంతా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే వారి జీవన శైలితో పాటు అభివృద్ధి మార్గంలో వెళ్లడానికి విద్య కారణమన్నారు. బుద్ధ సేవ రత్న అవార్డు వచ్చినందుకు చాలా సంతోషిస్తున్నానని,ఈ అవార్డుతో మరింతగా బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధ బిచ్చువులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# 'డప్పు'కు జాతీయ గుర్తింపు కావాలి




**రేణిగుంట, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే :** డప్పు కళాకారులకు జాతీయ గుర్తింపు కార్డు కావాలని తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య డిమాండ్ చేశారు. డబ్బు తరువుకు అదురు అయ్యేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డప్పు కళాకారుల సంఘం తిరుపతి జిల్లా మూడవ మహాసభ మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. అనంతరం రేణిగుంట ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసి డప్పు కళాకారుల డిమాండ్లు, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సంక్రాంతి వెంకటయ్య మాట్లాడుతూ డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు, రెండు ఎకరాల పొలం ఇవ్వాలని, బస్సు, రైలులో ఉచిత ప్రయాణ సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ 4000 నుంచి 7000 పెంచి ఇవ్వాలని కోరారు. డప్పు కళాకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం నుంచి పది లక్షలు నష్టపరిహారం అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడిచిపోయిన ఇప్పటివరకు డబ్బు కళాకారుల పెన్షన్ జాబితాను ఆన్లైన్లో ఉంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డప్పు కళాకారులకు ధార్మిక క్షేత్రాలలో ప్రదర్శనలకు, ట్రస్ట్ బోర్డులో పదవులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డప్పు కళాకారులకు ధార్మిక క్షేత్రాల్లో ప్రదర్శనలకు, ట్రస్ట్ బోర్డులో పదవులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం నుండి డప్పు కళాకారులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడి మృతి బాధాకరం

## చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి లోకేష్

**చంద్రగిరి, పబ్లిక్ టుడే :** ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్,టీడీపీ సీనియర్ నాయకుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని యువ నాయకులు,రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ,గడ్డం వారి పల్లిలోని సుబ్రహ్మణ్యం నాయుడు ఇంటికి నారావారిపల్లి నుంచి మంత్రి లోకేష్ రోడ్డు మార్గంలో చేరుకున్నారు.మంత్రి లోకేష్ బాబు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి వినీల్ ,పలువురు ప్రజాప్రతినిధుల తో కలిసి దివంగత పల్లి నేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,నివాళులు అర్పించారు.ఆకస్మిక మరణంతో కుటుంబ పెద్దను కోల్పోయి విషాదంలో ఉన్న సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుబ్రహ్మణ్యం నాయుడు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ విచారం వ్యక్తం చేశారు ఆయన లేని లోటు మరి ఎవరు పూడ్చ లేనిదని ఆవేదన వ్యక్తంచేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా, 2024 ఎన్నికలలో పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ ఏ కార్యక్రమాన్ని అప్పజెప్పిన రెండవ ఆలోచన లేకుండా శ్రమించి విజయవంతం చేశారన్నారు. దుఃఖంతో కుంగిపోతున్న సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి రాకతో గడ్డం వారిపల్లికి భారీగా టీడీపీ కార్యకర్తలు,అభిమానులు చేరుకున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మంత్రి లోకేష్ కు కార్యకర్తలను పేరుపేరునా పరిచయం చేసారు.మంత్రి లోకేష్ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో పులివర్తి వినీల్, ఏ బాలకృష్ణ, వైకుంఠం శ్రీధర్ నాయుడు, ఎస్ గౌస్ బాషా, ఏ ఈశ్వర్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, వి రమేష్ రెడ్డి, లోకద్రి నాయుడు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## విద్యార్థి దశ నుంచే భగవద్గీతను అభ్యసించాలి


### - మల్లెంబాకం మునికృష్ణారెడ్డి



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే:** భగవద్గీతను విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు అభ్యసించాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం ప్రజాభూమి ఆర్సి ఇన్చార్జి పెరిమిడి రఘు కుమారుడు సాయి తేజకి భగవద్గీతను అందజేశారు.ఈ సందర్భంగా మల్లెంభాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భగవద్గీతను అధ్యయనం చేయటం వల్ల విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణతో పాటు నేటి సమాజంలో ఉన్న జీవనశైలి విధానంపై సరేన అవగాహన ఉంటుందని తెలిపారు.చిన్ననాటి నుంచే భగవద్గీతను అధ్యాయం చేయటం వల్ల ప్రతి సమస్యకు భగవద్గీత సరైన మార్గం చూపుతుందన్నారు. విద్యార్థులకు తెలుగులో చదివే విధంగా భగవద్గీతను హైందవ వారి సౌజన్యంతో బొమ్మలతో కూడిన భగవద్గీతను త్వరలో అందుబాటులో తెస్తామని తెలిపారు.అనంతరం సాయి తేజ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే గ్రంథాలపై ఆసక్తి ఎక్కువ అని అన్నారు, మునికృష్ణారెడ్డి ద్వారా భగవద్గీతను అందుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పెరిమిడి రఘు.పెరిమిడి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## అరటి సాగు రైతులకు భారీ నష్టం

### - ప్రభుత్వం ఆదుకోవాలి రైతులు డిమాండ్



**వి.కోట, పబ్లిక్ టుడే:** అరటి సాగు రైతులకు భారీ నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే లక్ష రూపాయలు ప్రైవేట్ వ్యక్తులు దగ్గర అప్పులు చేసి అరటి సాగును మండలంలో రైతులు సాగు చేశారు. వినాయక చవితి, దసరా, దీపావళి పండుగలకు మంచి ధరలు వస్తాయని ఆశతో రైతులు ముందస్తుగా ప్రణాళికలు వేసుకుని అప్పులు చేసి రైతు పంటలను సాగు చేశారు. అమ్ముదామంటే వ్యాపారస్తులు రాకపోవడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు తోటలోనే మాగి రాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలోని ముమ్మిదేర్లపల్లి, కల్లుపల్లి, ఇటుక రాళ్లపల్లి, బోయ చిన్నగన్నపల్లి, కొంగాటం గ్రామాల్లో అరటి తోటలు గెలలు గెలలుగా రాలిపోతున్నాయి. రైతులకు ఇంత తీవ్ర నష్టం జరుగుతున్నప్పటికీ ఉద్యాన శాఖ పట్టించుకోకపోవడంతో పాటు మార్కెట్ శాఖ అధికారులు సైతం అరటి రైతుల మొఖం చూడడం లేదు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనిరైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు తప్ప అరటి పంటలు సాగు చేసిన రైతులకు మద్దతుగా గిట్టుబాటు ధర కల్పించాలని అధికార పరిచయం కూడా మాట్లాడకపోవడం చాలా బాధాకరమన్నారు. అరటి పంటలు సాగు చేసిన రైతులు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రామకుప్పంలో వాల్మీకి మహర్షి జయంతి



**రామకుప్పం, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే :** రామకుప్పం మండలంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండలంలోని వాల్మీకి కులస్తులు వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ట్రాక్టర్లలో ఏర్పాటుచేసి మండలంలోని పలు గ్రామాల్లో ఊరేగించారు. మండల కేంద్రంలో కూటమి నేతల కలిసి డబ్బులు, మంగళ వాయిద్యాలు టపాకాయలు, బాణాసంచా పేల్చి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, రామ్మూర్తి, రవి రెడ్డి,టీవీ రవి, బాలరాజు, మంజునాథ్ రెడ్డి, సురేష్, నవీన్, నరసింహులు, శంకరప్ప, కిట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త మృతి



**రామకుప్పం, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే :** మేజర్ గ్రామపంచాయతీ రామకుప్పం టిడిపి సీనియర్ నేత పాపయ్య శెట్టి అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం కూటమి నేతలు సమాచారం తెలుసుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు, వెంకటరమణ ఆనంద రెడ్డి, నేతలు టీవీ రవి, బాలరాజు, పద్మనాభ రెడ్డి,పద్మమ్మ, ఆదిల్, సుబ్రహ్మణ్యం, మురళి, మంజునాథ్, సురేష్, నరసింహులు, అంజి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి




**వి.కోట, పబ్లిక్ టుడే:** చీఫ్ జస్టిస్ గవాయిపై చెప్పుతో దాడి చేసిన లాయర్ ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని దళిత సంఘ నేతలు మంగళవారం డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ కూడలిలో మండలంలోని అన్ని సంఘాలకు చెందిన దళిత నేతలు చేరుకొని బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించి అనంతరం వక్తలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సనాతన ధర్మం ఎంతగా పెట్రేగిపోయిందంటే భారతదేశానికి పెద్ద కోర్టు అయిన సుప్రీంకోర్టులో పనిచేస్తున్న సిజెఎస్ గవాయిపై లాయర్ కిషోర్ లోకేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోచట్టపరమైన చర్యలు తీసుకోవడంతో యావజ్జీవ కారాగార శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘ నేతలు పాల్గొన్నారు.

## ఏపీఎం, సీసీలపై చర్య తీసుకోవాలి




**చిత్తూరు అక్టోబర్ 7 పబ్లిక్ టుడే:** తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం సంఘమిత్రలు రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ వర్క్ నిలిపివేసి పోరాటం చేస్తున్నారని చిత్తూరు జిల్లాలో బలవంతంగా సంఘ మిత్రులను ఏపిఎంలు సీసీలు బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే మానుకోవాలని ఏపీ వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు వాడా గంగరాజు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ కార్యదర్శి శ్రీధర్ బాబులు డిమాండ్ చేశారు మంగళవారం సిఐటి యు కార్యాలయంలో సంఘ మిత్రుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యం నెరవేరడానికి పని బాగా జరగడానికి 5 సిమ్ములు ఇచ్చి కొత్త ఫోన్లు ఇవ్వాలని ప్రస్తుతం వాడుతున్న ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని అందువల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని రాష్ట్రవ్యాప్తంగా సంఘమిత్రలు ఆన్లైన్ వర్క్ నిలిపివేయడం జరిగిందని వారు పేర్కొన్నారు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఆన్లైన్ వర్క్ నిలిచిపోయిందని అయితే చిత్తూరు జిల్లాలో మాత్రం అధికారులు సంఘమిత్రాలను బెదిరిస్తూ పని చేయించడం దారుణం అన్నారు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న సంఘమిత్రలను బెదిరించడం ఏంటని వారు ప్రశ్నించారు జిల్లాలో ఏపీఎంలు సీసీలు సహకారంతో కొంతమంది సంఘమిత్రాలు అక్రమాలకు పాల్పడుతుంటే అధికారులు మాత్రం కేవలం సంఘమితాల పైన మాత్రమే చర్యలు తీసుకోవడం ఏపీఎంసీసీలను వెనకేసుకుని రావడాన్ని పారు తప్పు పెట్టారు రాజకీయ జోక్యం కూడా తీవ్రమైతున్నదని రాజకీయ వేధింపులు మానుకోవాలని వారు డిమాండ్ చేశారు ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సంఘమిత్రల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆ సమస్యలు పరిష్కారం చేయకపోవడం సరైనది కాదన్నారు వెంటనే సంఘమిత్రలకు 5జి సిమ్ములు కొత్త ఫోన్లు ఇచ్చి హెచ్ఆర్ పాలసీ అమలు చేసి వేతనాలు పెంచి సంఘ మిత్రలఅకౌంట్ కి వేతనాలు వేయాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## సీపీఐ తులసిరాజన్‌కు సతీ వియోగం



**రేణిగుంట, అక్టోబర్ 7 పబ్లిక్ టుడే:** జిల్లా సిపిఐ సీనియర్ నేత తులసి రాజన్ సతీమణి విజయమ్మ (50) మంగళవారం ఉదయం కన్నుమూశారు. చెన్నైలోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఆమె మరణించారు. తొలుత రమాదేవి ఆసుపత్రికి అక్కడ నుంచి చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ ఆమె గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఘటన జరిగిన సమయంలో భర్త తులసి రాజన్ ఆమె వద్ద ఉన్నారు. విజయమ్మ మృతదేహాన్ని తులసి రాజన్ స్వగ్రామమైన రేణిగుంట లోని సిబిఐడి కాలనీ వెనుకవైపున బాలాజీ నగర్ కు ఆమె భౌతిక కాయని తీసుకొచ్చారు.

**ప్రముఖులు సంతాపం**

తులసి రాజన్ సతీమణి విజయమ్మ మృతి పట్ల రేణిగుంట సర్పంచ్ నగేష్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కమిటీ అధ్యక్షులు సిహెచ్ ఐజయ్య, వైకాపా పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సిపిఐ నేతలు, ఒడ్డిమిట్ట నాగరాజు, వార్డు సభ్యులు ఇన్బానాదన్ సిపిఐ నేతలు సంతాపం తెలిపారు. సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ విజయమ్మ మృతి అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. తులసి రాజన్ జీవితంలో సగమైన విజయమ్మ లేని లోటు తీరనిది అని అన్నారు. విజయమ్మ మృతి చెందారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యామని ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు తెలిపారు. తులసి రాజన్ సిపిఐ నేతగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారని తులసి రాజులకు వెన్నంటూ ఉంటూ ఆయనను ప్రోత్సహించే విజయమ్మ మృతి తీరని లోటని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వైకాపా పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ ప్రార్ధించారు.

## డీపీవో సుధాకర్ రావుకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు



**పబ్లిక్ టుడే-వెదురుకుప్పం:** సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ సోమవారం అందుకున్నారు.విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈక్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక సేవలు అందించిన నేపథ్యంలో రాష్ట్రంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ క్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక సేవలు అందించిన చిత్తూరు డిపిఓ సుధాకర్ రావుకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ తో పాటు ప్రశంసా పత్రం అందించి అభినందించారు.ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా లోని ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.చిత్తూరు జిల్లా పరిధిలో పంచాయితీల పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృషి సారించి ఉత్తమ సేవలు అందించినందుకు గాను డిపిఓ అవార్డ్ అందుకున్నారు.ఆయనకు పలువురు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన




**వి.కోట, పబ్లిక్ టుడే:** గూడ్స్ సేల్స్ టాక్స్ పై అవగాహనను మండల ఎడ్యుకేషన్ అధికారి చంద్రశేఖర్ పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక గోవిందనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జిఎస్టి పైన క్లుప్తంగా మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో గత పాలనలో కంటే ప్రస్తుతం రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డైరెక్ట్ మరియు ఇన్ డైరెక్ట్ పనులను చాలావరకు తగ్గించారని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అని కొనియాడారు. ప్రతి కుటుంబానికి 15 వేల రూపాయల వరకు ఆదావుతుందని అదేవిధంగా వ్యాపారస్తులకు సైతం అమ్మకాలు పెరుగుతాయన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా రోజువారి ఉపయోగించే వస్తువులపై సున్న నుండి ఐదు శాతం మాత్రమే కొనసాగుతుందన్నారు. గతంలో కిరాణా సామాగ్రికి 18 మరియు 12 శాతం జిఎస్టి ఉంటే ఎన్డీఏ ప్రభుత్వం కేవలం ఐదు శాతం మాత్రమే తీసుకొని వచ్చారని నిత్యవసర వస్తువులు కూడా ఆ ఐదు శాతమేనని, ఆరోగ్యం మరియు జీవిత బీమా లకు గతంలో 18 శాతం ఉంటే ప్రస్తుతము పూర్తిగా రద్దు చేశారని దుస్తులు పాదరక్షలు పై గతంలో 12 శాతం ఉంటే ప్రస్తుతం ఆయన శాతం చేశారని మందులు గతంలో 12 శాతం ఉంటే ఇప్పుడు కేవలం ఐదు శాతం అని స్టేషనరీ గతంలో 12 శాతం ఉంటే ఇప్పుడు ఐదు శాతంగా తీసుకువచ్చారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ప్రైవేటు పాఠశాలల్లో మూడు నుంచి ఐదు గంటల వరకు జీఎస్టీ పైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని పూర్తిప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని పూర్తి చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రమీల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జీవనోపాధి కోల్పోతున్న రైతులను ఆదుకుంటాం

### - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**రామకుప్పం, అక్టోబర్ 7, పబ్లిక్‌టుడే:** రైతుల భూములు మినీ ఎయిర్పోర్ట్ కు ఇప్పుడు పరిశ్రమలకు రైతుల భూములు తీసుకుంటున్నామని జీవనోపాధి కోల్పోతున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం తర్వాత అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మణిరత్నం, కడ పిడి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం రామకుప్పం మండలంలోని మణింద్రం పత్తికుప్పం గ్రామ రెవెన్యూ లలో భూములు కోల్పోతున్న రైతులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంచాయతీలో ఇప్పటికే 367 ఎకరాలు రెండు సార్లు మినీ హెయిర్ స్ట్రిప్ నిర్మాణానికి భూములు అందించమన్నారు. ఇప్పుడు ఆరు వందల ఎకరాలు పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇస్తే ఎకరా, రెండు ఎకరాలు ఉన్న రైతులు తమ జీవన ఉపాధి కోల్పోతామంటూ, ససేమిరా భూముల ఇవ్వమని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. దీంతో 2 వందల ఎకరాలైన భూములు ఇవ్వాలని నేతల కోరారు. మూడు రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెల్లి చర్చించి రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంపు పంప్ తహసిల్దార్ కౌలేష్ ,టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్, ఆర్డీవో శ్రీనివాసరాజు, టిడిపి మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, రెస్కో చైర్మన్, వైస్ చైర్మన్ ప్రతాప్, విశ్వనాథ్ ,ఏఎంసీ చైర్మన్ రాజు, నేతలు సీతాపతి, రామ్మూర్తి, చలపతి ,చిన్నకృష్ణ, గుర్రప్ప వెంకట్రామ గౌడు, మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, రామరాజు నాయక్, జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 20న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

**తిరుమలఅక్టోబర్ 7, పబ్లిక్‌టుడే:** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ ఆభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

### నేటి నుంచి దివ్యాంగుల పెన్షన్లు

# ప్రత్యేక నిపుణులచే పునఃపరిశీలన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి పబ్లిక్ టుడే, అక్టోబర్7** దివ్యాంగుల పెన్షన్లు మరియు ఆరోగ్య (హెల్త్) పెన్షన్ల పునఃపరిశీలనకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం సాయంత్రం జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిఎల్డిఓలు, డిఎంహెచ్ఓ, పిసిహెచ్ఎస్, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ఎస్.వి. రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్ శ్రీకాళహస్తి, ఏరియా హాస్పిటల్ గూడూరు సూపరింటెండెంట్లు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఏపీఎంసీ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అనర్హులుగా గుర్తించి, నోటీసులు జారీ చేయబడిన పెన్షన్ దారులు 30 రోజుల లోపు అప్పీల్ చేసుకున్నవారి పునఃపరిశీలన కోసం నేటి నుండి (బుధవారం) నుంచి రుయా హాస్పిటల్, శ్రీకాళహస్తి మరియు గూడూరు ఏరియా హాస్పిటల్స్ లో ప్రత్యేక నిపుణులచే పరిశీలన ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేయడం, లబ్ధిదారులను హాస్పిటల్‌కు తరలించడం, పునఃపరిశీలన కోసం అవసరమైన ఏర్పాట్లు చేయడం వంటి అంశాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. హాస్పిటల్‌లలో శానిటేషన్, త్రాగునీరు, ఆహార వసతి వంటి సౌకర్యాలు మున్సిపల్ కమిషనర్లు మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్లు సంయుక్తంగా ఏర్పాటు చేయాలని సూచించారు. బెడ్‌రిడెన్ హెల్త్ పెన్షన్ లబ్ధిదారులు ప్రయాణానికి అనుకూలంగా లేని సందర్భాల్లో 104, 108 అంబులెన్స్ సేవల ద్వారా వారిని హాస్పిటల్‌కు తరలించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా కోఆర్డినేటర్ తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పునఃపరిశీలన కార్యక్రమం తప్పులు లేకుండా



జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి హాస్పిటల్‌లో రోజుకు ఒక స్పెషలిస్ట్ డాక్టర్ ద్వారా ఆర్థో/లోకోమోటర్ (ఎముకల సమస్యలు) - 30 మందిని, హియరింగ్ ఇంపెయిర్డ్ (వినికిడి లోపం) 30 మందిని,మెంటల్ రిటార్డేషన్ / మెంటల్ ఇల్నెస్-20 మందిని, విజువల్లి ఛాలెంజ్డ్ (దృష్టి లోపం) - 20 మందినిలి పరిశీలించాలన్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, వెల్ఫేర్ సెక్రటరీలు లబ్ధిదారులకు నోటీసులు అందజేసి, హాస్పిటల్‌లో నిర్దిష్ట తేదీన హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి అలసత్వం లేదా నిర్లక్ష్యం చూపించినా చర్యలు తీసుకొనబ డుతాయని తెలిపారు.

# నారాయణస్వామి 3500 కోట్లు కుమార్తెలకు దోచిపెట్టారు

- నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి..
- నీచ రాజకీయాలు సరికాదు
- రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ఆరోపణ



**తిరుపతి ప్రెస్ క్లబ్ పబ్లిక్ టుడే:** బీవైసిపి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి స్థాయిలో పనిచేసిన లిక్కర్ నారాయణస్వామి 3500 కోట్లు తన కుమార్తెలకు దోచిపెట్టి తాను నీతిమంతుడనని చెప్పుకోవడం సిగ్గుచేటని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆరోపించారు. ఎస్సీ వర్గాలకు రాజకీయ భిక్ష పెట్టిన దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద చిల్లర రాజకీయాలు చేయడం లిక్కర్ నారాయణస్వామికి సరైన పద్ధతి కాదన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చేపట్టేందుకు 40 ఏళ్ల రాజకీయ చరిత్ర అని చెప్పుకొని నారాయణస్వామి సహకరించాలి తప్ప కొజ్జా రాజకీయాలు చేయడం నీచ రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు. రెండు సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టడంతో సత్యవేడు నియోజకవర్గ ప్రజలు తరిమి కొడితే గంగాధర నెల్లూరు కి పారిపోయి వచ్చి ఇక్కడ కూడా తన గెలుపుకు సహకరించిన రెడ్డి మరియు ఎస్సీ వర్గాలకు ఎలాంటి సహకారం అందించకుండా కనీసం వారికి తిరుమల దర్శనానికి సైతం లెటర్ ప్యాడ్లు ఇవ్వకుండా వాటిని సైతం అమ్ముకున్న ఘనుడు నారాయణస్వామి అని ఆరోపించారు. అలాంటి వ్యక్తి నేడు తాను నీతివంతుడనని ప్రచారం చేసుకోవడం ప్రజలు గమనించాలన్నారు. వెదురుకుప్పం మండలం దేవళం పేటలో అంబేద్కర్ విగ్రహాన్ని సైతం తన చెంచాలతో రాజకీయం చేయాలని ఆ బాసు పాలైన నారాయణస్వామి సామాజికంగా, రాజకీయంగా పూర్తిగా దిగజారిపోయినట్లు ఆరోపించారు. తమలాంటి వెనుకబడిన వర్గాలకు రాజకీయ బిక్ష ప్రసాదించిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నారాయణస్వామి చేసిన చర్యలు తన స్థాయికి సరైన పద్ధతి కాదని ఆరోపించారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయలే తప్ప తన స్వార్థం కోసం నీచంగా వ్యవహరించడం సరికాదన్నారు .తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అని పలక కొట్టుకుంటున్న నారాయణస్వామి గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఒక పరిశ్రమను సైతం తీసుకురాలేకపోయారని, తాను నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించాలని సదుద్దేశంతో 300 బిలియన్ డాలర్ల సామర్థ్యం కలిగిన పాలి హౌస్ పరిశ్రమలు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడితే, స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్న రైతులను సైతం రెచ్చగొట్టి పరిశ్రమలను అడ్డుకునేందుకు నారాయణస్వామి చర్యలు చేపట్టడం ప్రజలు గమనించాలన్నారు.

## శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో
# ముగిసిన పవిత్రోత్సవాలు


**వాల్మీకిపురం , పబ్లిక్ టుడే:**

అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభిరామ స్వామి వారి ఆలయంలో మంగళవారం మహాపూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం భాగవత ఆరాధన, మహా పూర్ణాహుతి, కుంభ ప్రక్షన, పవిత్ర విసర్జన, చక్రస్నానం తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం తిరుచ్చి వీధి ఉత్సవంలో భాగంగా ఉత్సవ మూర్తులు ఊరేగింపుగా వెళ్లి భక్తులకు ఆశీర్వదించనున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వృద్ధి 6.5 శాతం

## బ్యాంక్ అంచనాలు, 2026లో మందగింపు హెచ్చరిక!

**భారత ఆర్థిక విభాగం,పబ్లిక్ టుడే :**



భారతీయ ఆర్థిక మార్కెట్లు నాల్గో రోజు వృద్ధి సాధించాయి. సెన్సెక్స్ 137 పాయింట్లు ఎక్కువై 81,500 పాయింట్లకు చేరుకుంది, నిఫ్టీ 25,100 పాయింట్ల మీదుగా ముగిసింది. ఫైనాన్షియల్ స్టాకులు ఈ ఊపంతో ముందుండగా, ఐటీ సెక్టార్ మరో సన్నాహక బలహీనతను ఎదుర్కొంటోంది. వరల్డ్ బ్యాంక్ భారత ఆర్థిక వృద్ధి అంచనాలను మార్చింది, కానీ 2026లో మందగించే అవకాశం ఉందని హెచ్చరించింది. మంగళవారం (అక్టోబర్ 7, 2025) ప్రధాన వ్యాపార, ఆర్థిక పరిణామాలను మనం విశ్లేషిస్తాం.

**స్టాక్ మార్కెట్:** ఫైనాన్షియల్స్ ఆధ్వర్యంతో నాల్గో రోజు వృద్ధి : భారతీయ షేర్ మార్కెట్లు మంగళవారం కూడా బుల్లిష్ ట్రెండ్‌ను కొనసాగించాయి. ఉదయం 450 పాయింట్లు ఎక్కువైన సెన్సెక్స్ చివరికి 137 పాయింట్లు (0.17%) పెరిగి 81,523.41 పాయింట్లతో ముగిసింది. నిఫ్టీ 25,100 పాయింట్ల మీదుగా ముగిసింది, ఇది నాల్గో సెషన్ వృద్ధి. ఫైనాన్షియల్ స్టాకులు ఈ ఊపానికి కారణం. జియో ఫైనాన్షియల్, భారతి ఎయిర్‌టెల్, ఎచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ టాప్ గెయినర్లుగా నిలిచాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 0.2% పెరిగింది, ఎచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ మరియు ఐసిసిసిఐ బ్యాంక్ 0.9% వృద్ధి సాధించాయి. బజాజ్ ఫైనాన్స్ 0.8% ఎక్కువైంది. మిడ్‌క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు కూడా 0.3-0.5% పెర టెలికాం, బ్యాంకింగ్ సెక్టర్లు ముందుండగా, ఐటీ మరియు ఫార్మా కొంచెం దిగజారాయి.

మంగళవారం ఫోకస్‌లో ఉన్న స్టాకులు: ఎల్‌టీఐ మైండ్‌ట్రీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎచ్‌సీఎల్ టెక్, ఆయిల్ ఇండియా మరియు టెలికాం స్టాకులు. మైరా అసెట్ షేర్‌ఖాన్‌ల సోమిల్ మెహతా మహీంద్రా-మహీంద్రా మరియు భారత్ ఫోర్జ్‌లను కొనుగోలు చేయమని సిఫార్సు చేశారు.

**వరల్డ్ బ్యాంక్ అంచనాలు:** 2025-26లో 6.5% వృద్ధి, కానీ 2026లో మందగించే అవకాశం : వరల్డ్ బ్యాంక్ మంగళవారం దక్షిణాసియా అభివృద్ధి నివేదిక విడుదల చేసింది. భారతదేశం ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండనుందని, 2025లో 6.6% వృద్ధి సాధిస్తుందని అంచనా వేసింది. బలమైన వినియోగం, పెట్టుబడులు దీనికి కారణం.

కానీ 2026లో దక్షిణాసియా వృద్ధి 5.8%కి మందగిస్తుందని, ఇందులో భారతదేశం ప్రభావితమవుతుందని హెచ్చరించింది. అమెరికా భారత వస్తువులపై టారిఫ్‌లు పెంచడం, రష్యన్ ఆయిల్ దిగుమతులు దీనికి కారణాలు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాను 6.3% నుంచి 6.5%కి పెంచింది. దక్షిణాసియా మొత్తం 2025లో 6.6% వృద్ధి సాధిస్తుంది, కానీ భౌగోళిక రాజకీయాలు, మార్కెట్ అనిశ్చితులు మందగించేలా చేస్తాయని నివేదిక పేర్కొంది. భారతదేశం భౌగోళిక సమతుల్యతలో ఉండాలి, కానీ పాశ్చాత్య దేశాలతో దూరం పెరగకూడదని నిపుణులు సూచించారు. రష్యన్ ఆయిల్ దిగుమతుల వల్ల అమెరికా టారిఫ్‌లు భారత ఎగుమతులను ప్రభావితం చేస్తాయని లాండౌ వ్యాఖ్యానించారు.

ఐటీ సెక్టార్: మరో సన్నాహక బలహీనత, డిమాండ్ మృదువుగా ఉంది : భారతీయ ఐటీ ఇండస్ట్రీ మరో క్వార్టర్ బలహీనతను ఎదుర్కొంటోంది. గ్రాహకుల డిమాండ్ మృదువుగా ఉండటం వల్ల 2 ఆదాయాలు తగ్గుముఖం పట్టాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, డబ్బా వంటి పెద్ద కంపెనీలు 2-5% ఆదాయ తగ్గుదలను నివేదించాయి. యూఎస్, యూరప్‌లో ఐటీ ఖర్చులు తగ్గడం దీనికి కారణం.

ఎల్‌టీఐ మైండ్‌ట్రీ, ఎచ్‌సీఎల్ టెక్ %ు%2 ఫలితాలను ప్రకటించాయి, కానీ మార్కెట్ ఆశల కంటే తక్కువగా ఉన్నాయి. ఈ సెక్టార్ 2025లో 8-10% వృద్ధి మాత్రమే సాధిస్తుందని అంచనా. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులు పెరిగినా, ఆర్థిక అనిశ్చితులు ఆలస్యం చేస్తున్నాయి.

కంపెనీ న్యూస్: గోద్రేజ్ కన్స్యూమర్ లాభాలు తగ్గుముఖం :

గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ %ు%2 కోర్ లాభాలు 10-15% తగ్గుముఖం పట్టవచ్చని ప్రకటించింది. కాస్మెటిక్స్, సోప్ సెగ్మెంట్‌లో పోటీ పెరగడం, ఇన్‌పుట్ కాస్ట్‌లు ఈ బలహీనతకు కారణం. కంపెనీ ఆదాయాలు 5% పెరిగినా, మార్జిన్‌లు ఒత్తిడిలో ఉన్నాయి. ఇది ఎఫ్‌ఎమ్‌సీజీ సెక్టార్‌లోని అనిశ్చితిని సూచిస్తోంది.

బ్యాంక్ ఆఫ్ ఇండియా 2లో 20% లాభ వృద్ధి నివేదించింది, రుణాలు 15% పెరిగాయి. ఆయిల్ ఇండియా కొత్త ఎక్స్‌ప్లోరేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది. ఎటర్నల్ కంపెనీలు మర్జర్ చర్చల్లో ఉన్నాయి.

ఆర్థిక విధానాలు %aౌ% గ్లోబల్ ప్రభావాలు : ఆర్బిఐ రేట్ కట్ అంచనాలు మార్కెట్‌ను ఉత్తేజపరుస్తున్నాయి. ఇన్‌ఫ్లేషన్ 5%కి చేరుకుంది, కానీ మాన్సూన్ ప్రభావం వల్ల ఆహార ధరలు తగ్గుముఖం పట్టాయి. యూఎస్ ఫెడ్ రేట్ కట్‌లు భారత రూపాయి విలువను 83.50కి స్థిరపరుస్తున్నాయి. గ్లోబల్ ట్రేడ్ టెన్షన్లు భారత ఎగుమతులను ప్రభావితం చేస్తున్నాయి. చైనా-యూఎస్ వాణిజ్య యుద్ధం భారతకు అవకాశాలు తెస్తోంది, కానీ టారిఫ్‌లు హిందుకుంటాయి.

**ముగింపు :** ఆశాభావాలతో ముందుకు

భారత ఆర్థిక వ్యవస్థ బలమైన అడుగులు వేస్తోంది, కానీ గ్లోబల్ అనిశ్చితులు సవాలుగా మారాయి. ఐటీ, ఎఫ్‌ఎమ్‌సీజీ సెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి. మీ ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలకు ఈ వార్తలు మార్గదర్శకంగా ఉంటాయి. రేపు మరిన్ని అప్‌డేట్‌ల కోసం మా పేపర్‌ను చదవండి.